RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 120 | పేజీలు : 4 | సోమవారం 2 నవంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు.. ఫేజ్-2కు రూ.150 కోట్లు

ప్రతి మండలంలో కూటమి జెండాలు


రెపరెపలాడాలి



- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం
- రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్య నిర్దేశం
- కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన
- పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం
- తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం

అమరావతి

రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి - మిగతా3లో



మురసు తుపాను ఎఫెక్ట్:

ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

- మురసు తుపాను హెచ్చరికలతో ఏపీ అప్రమత్తం
- పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటన
- నెల్లూరు--నర్సాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం
- కృష్ణా, గుంటూరు సహా ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్
- గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచన

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం



- పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ
- 4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ
- ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం

అమరావతి

రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు - మిగతా3లో



ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా లాహోర్

- సోమవారం ఉదయం ఏక్యూఐ 530గా నమోదు
- గుజ్రన్‌వాలా, ఫైసలాబాద్‌లోనూ తీవ్ర కాలుష్యం
- పాకిస్థాన్‌లో ఏటా 1.28 లక్షల అకాల మరణాలకు కాలుష్యం కారణమని అంచనా
- కాలుష్యంతో పాకిస్థానీయుల ఆయుర్దాయం 3.9 ఏళ్లు తగ్గే ప్రమాదం



నవంబర్ 11 నుంచి

కేటీఆర్ బస్సు యాత్ర

- 29న భారీ బహిరంగ సభ
- కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
- మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
- రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం

ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?



తెలంగాణలో కూడా అతి భారీ వర్షాలు

తెలంగాణపై కూడా మురసు తుఫాన్ ఎఫెక్ట్

ఈ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో కూడా భారీ వర్షాలు కురవనున్నాయి

ఈ మేరకు హైదరాబాద్ వాతావరణశాఖ పలు జిల్లాలకు భారీ వర్షసూచన

కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.





మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు

- రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం
- మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన
- సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ
- నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య
- బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ
- అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

- హైదరాబాద్‌లో పాదయాత్రకు ముందు కాంగ్రెస్‌పై అమిత్ షా ఆసక్తికర పోస్ట్!
- వరుస ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో ఉందని వ్యాఖ్య
- అరాచక మార్గాల్లో అధికారం కోసం ప్రయత్నిస్తోందని ఆరోపణ
- హైదరాబాద్ పాదయాత్రలో పాల్గొంటున్నట్లు ఎక్స్‌లో ప్రకటన
- కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా బీజేపీ నేతల భాగస్వామ్యం



సోమవారం 2 నవంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన నాయకులు



మడకశిర నవంబర్ 2 సీమ వార్త సాయంత్రం. పట్టణం లోని చీపులేటికి చెందిన వైఎస్సార్‌సీపీ బూత్ అధ్యక్షుడు చిన్నప్ప రెడ్డి, 7వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి బీరప్ప వైఎస్సార్‌సీపీ పార్టీకి రాజీనామా చేసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెలిసి ఈ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

"పంకా" పాలనలో.. పల్లె ప్రగతి శూన్యం..!!



....వైసీపీ హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్యం.

....అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.. అభివృద్ధికి పట్టం కట్టండి

....పరిగి మండలంలో జోరుగా రోడ్‌షో నిర్వహించిన మంత్రి సవితలి

.....అడుగడుగునా ఘన స్వాగతం పలికిన కూటమి శ్రేణులు

పరిగి నవంబర్ 2 సినిమా వార్త సాయంత్రం.

వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కనీస మౌలిక వసతులు కల్పించడంలో కూడా గత ప్రభుత్వం విఫలమైందని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.పరిగి మండలంలోని మోదా పంచాయతీ, శ్రీరంగరాజుపల్లి, పరిగి మండల కేంద్రం శిరేకోళం, ధనాపురం, నరసాపురం పైడేటి తదితర గ్రామాల్లో మంత్రి సవిత ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి శాసనకోట - మిగతా3లో





కమలం వికసిస్తేనే... సమాజానికి కాంతి..!!



గోరంట్ల 4 వ బిజెపి ఎంపీటీసీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం.

....కూటమి అభ్యర్థులను గెలిపించండి.. ఓటర్లకు పిలుపు.

ప్రచారంలో..... బిజెపి జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్ ఇంటింటా ప్రచారం.

అభ్యర్థి వెంట... పరిశీలకులు నిమ్మల శ్రీధర్,ఉమర్ ఖాన్.





"పంకా"కు ఓటు వేస్తే... మీ ఓటు వేస్టే..!!

....వైసీపీ కి ఓటు వేసి మీ ఓటు వృధా చేయకండి

.....డబల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి

.....జడ్పీటీసీ, ఎంపీపీ, 22 ఎంపీటీసీ లను గెలిపించండి

.....గోరంట్ల బీజేపీ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ

.... పాల్గొన్న పరిశీలకులు... నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్.

గోరంట్ల నవంబర్ 2 సీమ వార్త సాయంత్రం.

త్వరలో జరగబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో మొత్తం 22 గెలిచి గొడ్డలి పార్టీ కి చెక్ పెడతాం అన్నారు గోరంట్ల మండల బీజేపీ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, సోమవారం గోరంట్ల లోని బస్టాండ్ సర్కిల్, అన్నా క్యాంటిన్ ఏరియాల్లో 4 వ వార్డ్ కూటమి ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసులు తరుపున ప్రచారం చేసారు, టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్, జనసేన కన్వీనర్ సంతోష్, మైనారిటీ నాయకుడు ఉమర్ ఖాన్ - మిగతా3లో







సీమ వార్త సాయంకాలం
సోమవారం 2
నవంబర్ 2026

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా లాహోర్

పాకిస్థాన్‌లోని లాహోర్ నగరం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. సోమవారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య నమోదైన గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 530కి చేరింది. గాలిలో అత్యంత సూక్ష్మమైన పీఎం2.5 కాలుష్య కణాల సాంద్రత క్యూబిక్ మీటరుకు 343 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఐక్యూఎయిర్ ప్రపంచ నగరాల కాలుష్య ర్యాంకింగ్స్‌లో లాహోర్ అగ్రస్థానంలో నిలిచినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ జాబితాలో ఈజిప్ట్ రాజధాని కైరో 226 ఏక్యూఐతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ నగరాల్లోనూ వాయు కాలుష్యం తీవ్రంగా ఉంది. లాహోర్ తర్వాత గుజ్రన్‌వాలా 475, ఫైసలాబాద్ 435, ముల్తాన్ 280, సియాల్‌కోట్ 241 ఏక్యూఐతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. బహావల్‌పూర్ 180 ఏక్యూఐతో ఏడో స్థానంలో ఉంది. ప్రావిన్స్‌లో వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టే ఘటనలు పెరగడంతో గాలి నాణ్యత మరింత దిగజారుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌లో వాయు కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయం సగటున 3.9 ఏళ్లు తగ్గుతోందని పాకిస్థాన్ ఎయిర్ క్వాలిటీ ఇనిషియేటివ్ నివేదిక వెల్లడించింది. ఏటా సుమారు 1.28 లక్షల మంది అకాల మరణాలకు కాలుష్యం కారణమవుతోందని అంచనా వేసింది. కాలుష్యం వల్ల దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 6.5 శాతానికి సమానమైన ఆర్థిక భారం పడుతోందని తెలిపింది. లాహోర్‌లో కాలుష్యానికి ఎక్కువకాలం గురైతే ఆయుర్దాయం ఏడేళ్ల వరకు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 'పాకిస్థాన్ వాయు



కాలుష్యాన్ని ఆవిష్కరిస్తూ.. ఆరోగ్య ప్రమాదాలు, కారణాలు, పరిష్కారాలపై జాతీయ నివేదిక' పేరుతో రూపొందించిన అధ్యయనం కరాచీ, ఇస్లామాబాద్, రావల్పిండి, లాహోర్, పెషావర్ నగరాల్లో కాలుష్య పరిస్థితులను విశ్లేషించింది. లాహోర్‌లో పీఎం2.5 కాలుష్యానికి ప్రధాన కారణం రవాణా రంగమని నివేదిక పేర్కొంది. పరిశ్రమల వాటా 28 శాతం, ఇటుక బట్టీల వాటా 17 శాతంగా ఉన్నట్లు తెలిపింది. శీతాకాలంలో వాతావరణ పరిస్థితులు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయని వివరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచించిన వార్షిక పీఎం2.5 పరిమితి క్యూబిక్ మీటరుకు 5 మైక్రోగ్రాములు కాగా, లాహోర్‌లో వార్షిక సగటు స్థాయి 110 మైక్రోగ్రాములకు మించి నమోదవుతోంది. అంటే ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన పరిమితికి 22 రెట్లకు పైగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

తెలంగాణలో కూడా అతి భారీ వర్షాలు..



ఆగ్నేయ, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం నిన్న మధ్యాహ్నం అదే ప్రాంతంలో తుఫానుగా బలపడి ఈరోజు (నవంబర్ 2, 2026) తెల్లవారుజామున 02:30 గంటలకు పశ్చిమ మధ్య, దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా మరింత తీవ్రరూపం దాల్చింది. పశ్చిమ మధ్య, ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఉన్న ఈ తీవ్ర తుఫాను "మురసు" గత 6 గంటల్లో గంటకు 22 కి.మీ వేగంతో పశ్చిమ–వాయువ్య దిశగా కదిలి ఈరోజు ఉదయం 08:30 గంటలకు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది నెల్లూరుకు తూర్పు–ఆగ్నేయంగా 160 కి.మీ, చెన్నైకి ఈశాన్యంగా 180 కి.మీ, కావలికి తూర్పు–ఆగ్నేయంగా 180 కి.మీ, ఒంగోలుకు ఆగ్నేయంగా 210 కి.మీ, మచిలీపట్నంకు దక్షిణంగా 240 కి.మీ దూరంలో ఉంది. ఇది వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం నెల్లూరు -- నర్సాపూర్ మధ్య ఒంగోలుకు దక్షిణంగా దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తీవ్ర తుఫానుగా దాటే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 100 నుండి 110 కి.మీ వేగంతో, గరిష్టంగా 120 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

వాతావరణ సూచనలు

ఈ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరించింది. ఈరోజు, ఎల్లుండి రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు ఇంచుమించు అన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈరోజు రాష్ట్రంలోని కొన్ని దక్షిణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల, భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లోనూ కురిసే అవకాశం ఉంది. ఇక రేపు రాష్ట్రంలోని ఒకటి రెండు దక్షిణ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, కొన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిచే అవకాశం ఉంది. ఈరోజు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని దక్షిణ జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు 40 నుంచి 50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని కొన్ని దక్షిణ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, 50 నుంచి 60 కి.మీ గరిష్టంగా 70 కి మీ వరకు వేగం కలిగిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..
ఫేజ్-2కు రూ.150 కోట్లు



హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది. నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి. రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు. మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు..

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.

గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు.

మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?



ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు. అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి, డి ఎచ్ పి ఎస్ పిలుపు



మడకశిర నవంబర్ 2 సీమ వార్త సాయంత్రం. నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి డి.హెచ్.పి.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.ఆర్. హనుమంతు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండలం హుల్లికుంటే గ్రామ పంచాయితీ పరిధిలోని అస్సంపురం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి లక్ష్మి,కి ఎంపీటీసీ అభ్యర్థి భూతప్ప కి మద్దతుగా ప్రచారంలో పాల్గొని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను, ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు సర్వం సిద్ధం!

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి – ఎన్నికల అసిస్టెంట్ అధికారి శివరామకృష్ణ




తాడిపత్రి నవంబర్ 2 సాయంకాలం (సీమ వార్త): తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల అసిస్టెంట్ అధికారి శివరామకృష్ణ తెలిపారు. ఆదివారం జరిగిన తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో 68.34% పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. 48 వార్డులకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను ప్రభుత్వ పాలిటెక్నిక్ – తాడిపత్రి కళాశాలలో భద్రపరిచామని, అదే కేంద్రంలో కౌంటింగ్ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఏర్పాట్లు ఇలా: కౌంటింగ్ హాల్ వద్ద 3 అంచెల భద్రతా ఏర్పాట్లు ప్రతి టేబుల్ కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సిబ్బంది నియామకం సీసీటీవీ నిఘా, పోలీసుల భారీ బందోబస్తు ఫలితాల కోసం మీడియా సెంటర్ ఏర్పాటు ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ముందుగా చైర్ పర్సన్ ఓట్లు, ఆ తర్వాత వార్డుల వారీగా లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రశాంతంగా కౌంటింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఫలితాలపై తాడిపత్రి వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

రేపే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు - ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఐపిఎస్

తాడిపత్రి కౌంటింగ్ కు సర్వం సిద్ధం – సీసీటీవీ నిఘాలో ఓట్ల లెక్కింపు



తాడిపత్రి నవంబర్ 2 సాయంకాలం : తాడిపత్రి మున్సిపాలిటీకి సంబంధించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు నవంబర్ 3వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఐఏఎస్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చేసిన ఏర్పాట్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూం సీల్స్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. చైర్ పర్సన్ ఓట్లకు 10 టేబుళ్లు, వార్డు మెంబర్ల ఓట్లకు 10 టేబుళ్ల చొప్పున మొత్తం 20 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ వివరించారు. కౌంటింగ్ హాల్ లో సీసీటీవీ కెమెరాలు, నిరంతర పర్యవేక్షణ, మూడు అంచెల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, కౌంటింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని అధికారులు తెలిపారు. నవంబర్ 1న జరిగిన తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో 48 వార్డుల్లో భారీగా పోలింగ్ నమోదైంది. రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల కల్లా ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ నిర్వహించాలని జేసీ అధికారులను ఆదేశించారు.



ఎంపీటీసీ తరపున సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి ముమ్మర ప్రచారం



సోమందేపల్లి నవంబర్ 2 సీమ వార్త సాయంకాలం సోమందేపల్లి మారుతి నగర్ లో సోమవారం టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి నరేంద్ర తరపున సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి ఇంటింటి ప్రచారం చేపట్టారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి జడ్పిటిసి జయంతి సిద్ద లింగప్ప, ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్, 14 మంది ఎంపీటీసీల అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో రంగా రామాంజనేయులు, ఆస్సర్, బోయ ఆదినారాయణ, పార్థసారథి, పోలా శ్రీనివాసులు, అనిల్ కుమార్, మైలార్, భాస్కర్, నాగ శేషు, పూజారి శంకర, చింతా రామంజి,మురళి, జయ రాములు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఎంపీపీ చంద్రశేఖర్ ముమ్మర ప్రచారం



సోమందేపల్లి నవంబర్ 2 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని పాపిరెడ్డి పల్లి నలగొండ రాయన పల్లి గ్రామాలలో సోమవారం టిడిపి ఎంపీపీ అభ్యర్థి నీరు గంటి చంద్రశేఖర్ శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి జడ్పిటిసి జయంతి సిద్ద లింగప్ప,14 మంది ఎంపీటీసీల అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో హరికృష్ణ, క్రిష్టప్ప, వడ్డే సూరి, తదితరులు ఉన్నారు.

పరిటాల శ్రీ రాం తో బాగేపల్లి చలపతి భేటీ.

శ్రీరామును అఖండ మెజార్టీ తో గెలిపిద్దాం అంటూ పిలుపు.



తనకల్లు, నవంబర్ 2 సీమవార్త సాయంత్రం. నల్లచెరువు మండల పరిదిలోని బండ్రేవు వద్ద జడ్పీటిసి అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఉండగా ఆయనను మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి మర్యాద పూర్వకంగా కలసి అయనకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి చలపతి యొక్క అభిమానాన్ని చాట్టుకొన్నారు. శ్రీరామ్ బాగేపల్లి చలపతి శ్రీరామ్ అలింగనం చేసుకొని బాగున్నారా అని యోగ క్షేమములు ఆడిగి తన గెలుపు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాగేపల్లి చలపతి మాట్లాడుతూ పరిటాల రవి నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకొని పుట్టిన నాయకుడు పరిటాల శ్రీరామ్ అని ఆయన అన్నారు. కూటమి నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేసి తెలుగుదేశం పార్టీ తరుపున పరిటాల పులి శ్రీరామ్ ను అఖండ మెజారిటీ తో గెలిపించి ఆయన గిఫ్ట్ గా అందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువకిరణం బాగేపల్లి అశోక్, బాగేపల్లి సుబ్బయ్య, మాజీ జడ్పీటిసి రవీంద్ర, టీడీపీ యువనాయకులు వినోద్ తారక్, రాజశేఖర్ నాయక్, రామమూర్తి, మణి,తదితరులు పాల్గొన్నారు.

విజయమే ధ్యేయంగా ముందుకు దూసుకున్న వెళు తున్న ఎంపీటీసీ అభ్యర్థి శ్రీరంగప్ప



మడకశిర నవంబర్ 2 సీమ వార్త సాయంత్రం. నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం మల్లీనా మడుగు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ ఎంపిటిసి అభ్యర్థి ఎస్ శ్రీరంగప్ప , ఎంపీటీసీ అభ్యర్థి బి శ్రావణి ,సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం హెచ్చి హళ్లి, హెచ్ టి వడ్రహట్టి, జీరిగేపల్లి, కాలువేపల్లి ,మల్లీన మడుగు, హోస గొల్ల హట్టి ,గ్రామం నుండి తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ జయమ్మ చిక్కన్న, మాజీ ఎంపీటీసీ రాజన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురు మూర్తి, మాజీ పంచాయతీ అధ్యక్షులు మంజమ్మ బి నారాయణప్ప,, ఒక్కలిక సంఘం డైరెక్టర్ ఎంజి రంగనాథ్, యువ నాయకుడు రతమ్మ య శీజారప్ప,బండి రమేష్, బండి కృష్ణమూర్తి, బండి రంగనాథ్, బండి గోవిందప్ప, సిద్దగౌడ్, సిద్దప్ప, రమేష్, మారన్న, మంజునాథ, సురేష్, సన్నాహాల్లా, ఎస్సీ సెల్ రాజన్న, భూత రాజు, ఖాతాప్ప ఈ ర్యాలీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేసినందుకు మళ్ళిన మడుగు తెలుగుదేశం పార్టీ తరపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అలాగే మా అభ్యర్థి తెలుగుదేశం పార్టీ తరపున అఖండ మెజారిటీతో విజయం చేకూర్చాలని పేరుపేరునా ప్రతి ఒక్క కార్యకర్తలకు నాయకులకు ప్రార్థిస్తున్నాము అని తెలుగుదేశం పార్టీ గ్రామపంచాయతీ మళ్ళిన మడుగు తెలియజేశారు.

నందిని గెలుపు యువతకు మలుపు.

గోరంట్ల 6 వ ఎంపిటిసి టిడిపి అభ్యర్థి నందిని గెలుపు కోసం బారులు తీరిన జనం.

....టిడిపి నేత శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ జనంతో ఇంటింటి ప్రచారం.

అండగా నిలిచిన యాదవ సంఘం నేత... మునీశ్వరప్ప

పాల్గొన్న ఇన్చార్జి లు రాజారెడ్డి, హరి, హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ





గోరంట్ల నవంబర్ 1 సీమ వార్త. సాయంత్రం. గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని 6 వ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నందిని ఎన్నికల ప్రచారంలో సింగిరెడ్డిపల్లి వీధుల్లో సైకిల్ గుర్తు నినాదం మార్మోగింది. అభ్యర్థి భర్త టిడిపి నేత శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ ప్రాంత ఎంపిటిసి ఎన్నికల ఇన్చార్జులు రాజారెడ్డి హరి ల నేతృతంలో భారీ జన సమీకరణ మధ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకుడు మునీశ్వరప్ప టిడిపి అభ్యర్థి నందిని శ్రీకాంత్ అండగా ప్రచారంలో పాల్గొన్నారు.ఈ ప్రచారానికి రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జనసేన పార్టీ జడ్పిటిసి అభ్యర్థి భర్త అనిల్ కుమార్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి నరసింహులు, స్థానిక నాయకులు నరసురాం, ప్రభాకర లు ప్రచారంలో పాల్గొని అభ్యర్థి నందిని అఖండ మెజార్టీ కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పరాసు పల్లి రాజా, లేపాక్షి నవోదయ స్కూల్ శ్రీనివాసులు, దేవరాయ స్కూల్ కరస్పాండెంట్ సోమశేఖర్ యాదవ్, కసిరెడ్డిపల్లి గంగాధర, శంకర, తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయయాత్రే లక్ష్యంగా గుడిబండలో జోరుగా ప్రచారం

ప్రజాగళం ముందు నిలవలేక చతికిలపడిన ప్రతిపక్షం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్నికల ప్రచారం





మడకశిర నవంబర్ 2 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలో స్థానిక కూట మి పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసి అభ్యర్థుల విజ యాన్ని కాంక్షిస్తూ చేపట్టిన ప్రచార కార్యక్ర మం హోరెత్తింది. మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఈ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు అలాగే ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ అభివృద్ధి అంటే మీలాగా దోచుకోవడం, దాచు కోవడం కాదు! మీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి? ఇసుక, భూములు, చివరికి పథకాల్లోనూ అవినీతే మీ సర్కార్ నైజం! కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సూపర్ సిక్స్ హామీలు, పింఛన్ల పెంపు, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు, రైతన్నలకు అండగా నిలవడం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని అభివృద్ధే ధ్యేయంగా ముందుకు నడిపిస్తున్నాం. ప్రజల సంక్షేమమే మా అజెండా, అందుకే ప్రజల గుండెల్లో కూటమి జెండా నిలిచింది!" అన్నారు ఈ ప్రచార కార్యక్రమం రాళ్లపల్లి, శంకర్ గల్లు, జంబులబండ, కరికేరే గుడిబండ తదితర గ్రామాలు మరియు పంచాయతీలలో ఘనంగా సాగింది. గ్రామాల్లో కూటమి నాయకులకు ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి లక్ష్మీదేవమ్మ, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్, గుడిబండ మండలాల కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు మద్దన కుంటప్ప,, క్లస్టర్ ఇన్చార్జులు బాలేపల్లి రాజు, చిత్ర శేఖర్ యాదవ్, కో-క్లస్టర్ నాయకులు, ప్రధాన కార్యదర్శులు, కూటమి పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కూటమి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

సౌర విద్యుత్ వాడకంపై అవగాహన... గేట్ మీటింగ్ ఏర్పాటు



మడకశిర నవంబర్ 2 సీమ వార్త సాయంత్రం. పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ భారతప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్ సూచనలు మేరకు మడకశిర డిపో నందు సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించి డిపో మేనేజర్ సౌర విద్యుత్తు ఉపయోగం ఉంచుకోవాలని, డీజిల్ ఆదా చేసి భావితరాల వారికి ఈ వినియోగాన్ని ఉపయోగించుకునేందుకు సహకరించాలని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎండి రఫీక్, ఏపీపీటీడీ ఎంప్లాయర్ యూనియన్ డిపో అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్టీసీ మడకశిర డిపో ఆవరణంలో సౌర విద్యుత్ ప్రాంతాలు ఏర్పాటు చేసి స్వయం పత్తి పత్తి కింద మనమే విద్యుత్తును డిపో అందించే విధంగా డిపో మేనేజర్ సౌర విద్యుత్ ప్లాంటును డిపో ఆవరణంలో ఏర్పాటు చేయడానికి కృషి చేయాలి. అదేవిధంగా ఆర్టీ ఉన్న బస్సులకు డీజిల్ లీకేజ్ ఉన్న బస్సులకు వెంటనే మరమ్మత్తు చేసి డీజిల్ లీకేజీ లేకుండా చేసి, అదేవిధంగా బస్సులకు బ్లాక్ స్మోక్, వైట్ స్మోక్ రాకుండా రిపేరి చేసి కే పిఎల్ వేంచేందుకు మెకానికులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ సుబే గౌడ, లక్ష్మీకాంతం, పిడి సెక్షన్ సూపర్డెంట్ ఉల్లిగమ్మ, మహేష్, గ్యారేజ్ ఇంచార్జ్ సుబ్రమణ్యం, స్టోర్ సూపర్వైజర్ రియాజ్, ట్రాఫిక్ ఇంచార్జ్ హనుమంతరాయ, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, సెక్యూరిటీ కానిస్టేబుల్ రాజేష్, గ్యారేజ్ మెకానికులు శంకర్, మహేష్, మారుతి ప్రసాద్, మల్లికార్జున, రికార్డ్ టైసర్ రామన్న అధిక సంఖ్యలో పి టీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

"పంకా" పాలనలో.. పల్లె ప్రగతి శూన్యం..!!

-మొదటిపేజీ తరువాయి

వెంకటేష్‌తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు హొన్నంపల్లి నుంచి రాజగోపాల్, కోడిగినహళ్లి-1 నుంచి ఆనందకుమార్, కోడిగినహళ్లి-2 నుంచి చంద్రశేఖర్ (బీజేపీ), కోడిగినహళ్లి-3 నుంచి ఎం. ఆదినారాయణ, మోదా-1 నుంచి గీత కె., మోదా-2 నుంచి అన్నపూర్ణ, మోదా-3 నుంచి శాంతమ్మ, నరసాపురం నుంచి తిరుమలేష్, పరిగి-1 నుంచి పి. శ్రీనివాసులు, పరిగి-2 నుంచి సురేష్ (జనసేన), శ్రీరంగరాజుపల్లి-1 నుంచి శోభ ,శ్రీరంగరాజుపల్లి 2 నంజమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ప్రజలను అభ్యర్థించారు. రోడ్‌షోలో మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. వెనుకబడిన పరిగి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీటి సమస్యలు పరిష్కారం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిగి మండల వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మారుమూల గ్రామాల్లో సైతం సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులను కూడా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన అనంతరం వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో కనీసం మట్టెడు కూడా వేయలేదని, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలవగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి సవిత అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థులందరినీ అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కుటుంబ నాయకులు కూటమి జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు...

"పంకా"కు ఓటు వేస్తే... మీ ఓటు వేస్టే..!!

-మొదటిపేజీ తరువాయి

కలిసి ముమ్మర ప్రచారం చేసారు, జడ్పీటీసీ అభ్యర్థి జనసేన పార్టీ గ్లాస్ గుర్తుకు, ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేయండి అని ఓటర్లని ఓటు అడిగారు లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీధర్, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతంలో వైసీపీ పాలనలో జరిగిన అరాచకం చూసారు, ఇప్పుడు మా అభివృద్ధి చుడండి, మీ ఓటు వైసీపీ కి వేస్తె ఆ ఓటు వృధా అవుతుందని బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు.

కమలం వికసిస్తేనే... సమాజానికి కాంతి..!!

గోరంట్ల నవంబర్ 02 సీమ వార్త సాయంత్రం. ప్రస్తుతం జరుగుతున్న మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో గోరంట్లలోని నాలుగవ ఎంపీటీసీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేదర శ్రీనివాసులు కమలం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని భారతి జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జయం శేఖర్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ నెల 5న జరిగే జెడ్పి టిసి ఎంపీటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ గోరంట్ల పట్టణంలో సోమవారం నాడు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి జియం శేఖర్ ప్రచారంలో పాల్గొన్నారు స్థానికంగా 4 వ వార్డులో కూటమి పార్టీల అభ్యర్థిగా పోటీచేసిన బిజెపి బొట్టు శ్రీనివాసులును అలాగే జెడ్పి టిసి అభ్యర్థిగా పోటీచేస్తున్న సునేత్ర యాదవ్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు.పట్టణంలోని బ్రాహ్మణ వీధి, కుమ్మర వీధి, సంత మార్కెట్ రోడ్డు, పంచాయతీ బస్టాండ్ ఏరియాల్లో ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఆ ప్రాంత ఎన్నికల పరిశీలకులు నిమ్మల శ్రీధర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో మంత్రి సవితమ్మ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీ ఎంత పార్టీ అభ్యర్థి గెలిచి కమలం వికసిస్తేనే సమాజానికి కాంతి వస్తుందని శేఖర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం బిజెపి అభ్యర్థి బొట్టు శ్రీనివాసులు అనిల్ యాదవ్ సంతోష కుమార్ గాజుల రమేష్ పూల గంగాధర్ పసుపులేటి శ్రీనివాసులు చింత రామచంద్ర రెడ్డి పరిశీలకుడు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, శంకర్ రెడ్డి,నాగరాజు యాదవ్, కొర్రు ఆంజనేయులు,నరేష్, అశోక్, సబ్బీర్ శంకర్ లక్ష్మీదేవమ్మ ముంతాజమ్మ,రామాంజినమ్మ ధర్మవరం వరలక్ష్మి, మారుతీ, కాటేపల్లి అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి శ్రేణులు

కూటమినేతలకు ఘన స్వాగతం పలికిన ప్రజలు



సోమందేపల్లి నవంబర్ 2 సీమ వార్త సాయంకాలం సోమందేపల్లి మండల కేంద్రంలోని మండ్లి పంచాయతీలోని ముదుపుకుంట, మండ్లి, రూకలపల్లి, కొల్లకుంట గ్రామాలలో సోమవారం టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి జయంతి సిద్ధ లింగప్ప, జనసేన ఎంపీటీసీ అభ్యర్థి పకీరప్ప గారి శ్యామలమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సైకిల్ గుర్తుకు, గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమినేతల చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కుటుంబ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామన్నారు. మంత్రి సవితమ్మ చేసిన అభివృద్ధిని చూడండి భవిష్యత్తుకు నాంది పలకండని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,జనసేన మండల కన్వీనర్ జబీవుల్లా, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ వెంకటేష్, టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధలింగప్ప, జనసేన పార్టీ నాయకులు మంజు,జూలుకుంట సుజాతమ్మ, జనసేన పార్టీ స్థానిక సంస్థల హిందూపురం పార్లమెంటు కమిటీ సభ్యులు రంగేపల్లి నాగరాజు, జనసేన పార్టీ స్థానిక సంస్థల హిందూపురం పార్లమెంటు కమిటీ సభ్యులు సుమిత్రా రాయల్, జనసేన కొల్లప్ప, గంగాధర్ రాయల్,పంచాయతీ నాయకులుయు.ఆంజనేయులు, బైలంజి, రామాంజినప్ప, హనుమంతప్ప, నంజప్ప, జూలకుంట నారాయణ, రూకలపల్లి సూరి,కొల్లకుంట బుడ్డప్ప, నంజప్ప తదితరులు ఉన్నారు.



Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881